క్లుప్తంగా

నేడు సామూహిక అనఘాష్టమి వ్రతం

హన్మకొండ కల్చరల్ : మార్గశిరమాసం బహుళ అష్టమిని పురస్కరించుకొని వరంగల్‌లోని దత్త క్షేత్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు సామూహిక అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్నామని దత్తజ్ఞానబోధ ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు క్రికెట్ పోటీలు

ఖిలావరంగల్: మధ్యకోట రోడ్డులోని వాకింగ్ గ్రౌండ్‌లో సోమవారం ఉదయం 8 గంటలకు క్రికెట్ కోచ్ అనిల్ ఆధ్వర్యంలో రుద్రమాదేవి ప్రీమియర్స్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు బాజీ షాహిద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్న క్రీడాకారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ ప్రాంతంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాత్రికేయ మిత్రమండలి అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి



కాజీపేట: 63వ డివిజన్ బాపూజీనగర్ ప్రభుత్వ ఐటీఐ సమావేశ మందిరంలో ఆదివారం పాత్రికేయ మిత్రమండలిని ఏర్పాటు చేసుకున్నారు. మూడున్నర దశాబ్దాల కింద ఉదయం దినపత్రికలో పని చేసిన పాతమిత్రులు అంతా ఒక చోటకు చేరి పరపతి సంఘానికి శ్రీకారం చుట్టారు. సమావేశంలో పాత్రికేయ మిత్రమండలి అధ్యక్ష, కార్యదర్శులుగా దాసరి కృష్ణారెడ్డి, కన్నా పరశురాములు, కోశాధికారిగా అచ్యుత రఘునాథ్, ఉపాధ్యక్షులుగా కూన మహేందర్, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, కార్యదర్శులుగా పెండెం వేణు మాధవరావు, ముల్లంగి మోహన్ రెడ్డి, సభ్యులుగా రామ్మూర్తి, పి.వెంకటేశ్వర్‌రావు, ఎంఎల్ఎన్ మూర్తిలు ఎంపికయ్యారు.

మాజీ కార్పొరేటర్‌కు ఎమ్మెల్సీ పరామర్శ



వరంగల్ చౌరస్తా : వరంగల్ సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గోరంటల రాజు, బస్వరాజ్ కుమార్, ఏకాంబరం, రఘు తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి ఘన నివాళి



వరంగల్ చౌరస్తా : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్యారెల్స్



కాజీపేట రూరల్ : పట్టణంలో పలు కాలనీల్లో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు బాపూజీనగర్ గెత్సెమనే చర్చి పాస్టర్ ఆర్.రవిపాల్ ఆధ్వర్యంలో సభ్యులు క్యారెల్స్ కార్యక్రమం చేపట్టి సభ్యుల ఇంటింటిని దర్శించి క్రీస్తు జన్మదిన శుభవర్తమానంను చాటారు. పాస్టర్ రవిపాల్, చర్చి సభ్యులు కలిసి శాంటక్లాజ్‌తో బైబిల్ సందేశం, క్రీస్తు గీతాలు ఆలపించారు.

అనధికారిక లీజు!

దర్గాగా ఇసుక లారీల పార్కింగ్

- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు
- మూడేళ్లుగా ఇసుక కార్యకలాపాలు
- అక్రమ నల్లా కనెక్షన్
- ప్రహరీ ప్రస్తావనే లేదు!



ఎస్సారెస్పీ భూముల్లో నిలిపిన లారీలు

హసన్‌పర్తి: ఎస్సారెస్పీ భూములు లీజుకు ఇస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. అధికారుల సహకారంతోనే సదరు వ్యాపారికి అనధికారిక లీజు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల సహకారంతోనే ఆ వ్యవహారం సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. అయితే ఈవిషయమై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా అధికారులు మౌనంగా ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండ–కరీంనగర్ ప్రధాన రహదారి చింతగట్టు క్యాంపులోని నీటి పారుదలశాఖ ప్రధాన కార్యాలయం సమీపంలోనే సుమారు రెండెకరాల ఎస్సారెస్పీ స్థలం ఉంది. అయితే ఈ స్థలాన్ని మూడేళ్లుగా ఆ వ్యాపారి ఇసుక లా రీ లకు పార్కింగ్‌గా వినియోగించుకుంటున్నాడు. తొలుత పది లారీలను నిలుపగా.. ఇది కాస్తా యా భైకి చేరుకుంది. ఈ విషయమై స్థానికులు సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశా రు. అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

దర్గాగా పార్కింగ్



అనుమతి లేకుండా వెలిసిన షాపు

లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న ఈ భూమిలో దర్గాగా ఇసుక లారీల పార్కింగ్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ పార్కింగ్ కోసం సదరు వ్యాపారికి ఒక్కో లారీ యజమాని పెద్ద మొత్తంలో డబ్బులు ముట్ట జెప్పుతున్నట్లు తెలుస్తోంది. ఈమామూళ్లల్లో అధికారులకు కూడా భాగస్వామ్యం ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మూడు సంవత్సరాలుగా ఇక్కడ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఏడాది క్రితం ఇక్కడ అనుమతి లేకుండా షాపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంతటితో ఆగకుండా అందులో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. కనెక్షన్ కోసం తప్పనిసరిగా ఇంటి నంబర్ ఉండాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా ఇచ్చారో అధికారులకే తెలియాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రహరీ ఏమైంది?

ఏడాది క్రితం ఈ స్థలం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసేందుకు కొలతలు వేశారు. ఏమైందో ఏమో కానీ ప్రస్తుతం ఆప్రస్తావనే మరుగున పడింది. సదరు వ్యాపారికి అధికారపార్టీ నేతల అండ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

తొలగిస్తాం..

ఎస్సారెస్పీ భూములు లీజుకు వచ్చినట్లు ఆరోపణలు రావడం అవాస్తవం. సదరు వ్యక్తికి హెచ్చరికలు కూడా చేశాం. ఇక్కడ లారీలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. నల్లా కనెక్షన్ తొలగిస్తాం. **– రాజు, డీఈఈ**

రౌడీషీటర్లు భూపంచాయితీలకు వెళ్లొద్దు

మడికొండ : రౌడీషీటర్లు భూపంచాయితీలకు వెళితే చర్యలు తప్పవని మడికొండ సీఐ పుల్యాల కిషన్ హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించి సీఐ మాట్లాడారు. కక్ష సాధింపు ధోరణిని మానుకోవాలని, భూముల పంచాయితీల్లో తలదూర్చకూడదని కొట్లాటలు, గలాటాలకు పాల్పడితే ఇప్పుడున్న రౌడీషీట్‌తో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. సీపీ, డీసీపీ ఆదేశానుసారం రౌడీషీటర్ల ప్రవర్తన, నడవడికపై ఆరా తీసి రౌడీషీట్‌ను తొలగించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ కిషన్

కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి



హసన్‌పర్తి: మండల కేంద్రంలో ఆదివారం కుక్కల బీభత్సం సృష్టించిన సంఘటనలో 20 గొర్రెలు మృతి చెందగా మరో ఐదు గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. హసన్‌పర్తికి చెందిన రాకేష్‌కు 25 గొర్రెలు ఉన్నాయి. గొర్రెలు మందకు రక్షణగా చుట్టు కంచె ఏర్పాటు చేశాడు. అయితే ఆదివారం ఉదయం ఆరు కుక్కలు కంచె దూకి లోనికి వెళ్లి గొర్రెలపై దాడి చేశాయి. సమాచారం అందుకున్న వైద్యాధికారులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధితుడిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రామానుజన్ స్ఫూర్తితో నూతన ఆవిష్కరణలు

- టీఎస్‌కాస్ట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్



మ్యాథ్స్ ఎగ్జిబిట్స్‌ను తిలకిస్తున్న రాజేంద్రప్రసాద్

కాజీపేట అర్బన్ : విద్యార్థులు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో గణితంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని టీఎస్‌కాస్ట్ కార్యదర్శి డాక్టర్ సుంకే రాజేంద్రప్రసాద్ తెలిపారు. హంటర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్‌సెంటర్‌లో ఆదివారం నేషనల్ మ్యాథమెటిక్స్ డేను ఘనంగా నిర్వహించారు. వేడుకలను రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్‌సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. కేయూ మ్యాథ్స్‌హెడ్ ఆర్.భార్గవి, శాస్త్ర సాంకేతిక విద్యార్థుల సమాఖ్య సికింద్రాబాద్ వ్యవస్థాపకుడు జీడి సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి: నగరంలోని 1వ డివిజన్ ముచ్చర్లలో శ్రీనివాస రామాజన్ జయంతి ఆదివారం వేడుకలు నిర్వహించారు. రామాజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీ.హెచ్.వెంకటేశ్వర్ రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేష్, మల్లేశం, రవి, కిరణ్, రాజు, హరీష్, రమేష్, రణధీర్, గోపి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్ఎస్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



హన్మకొండ : హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయతలు, అనురాగాలతో జీవితం గడపాలన్నారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పండుగలను పదేళ్లపాటు అధికారికంగా జరిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలను, పేదలను విస్మరించిందని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మర్రి యాదవరెడ్డి, పులి రజనీకాంత్, లక్ష్మీనారాయణ, నయీముద్దీన్, కృష్ణ,రజనీకుమార్, ప్రశాంత్, రంజిత్, చాగంటి రమేష్ పాల్గొన్నారు.

అనాథ వృద్ధుల ఆకలి తీర్చాలి

ఖిలా వరంగల్: రహదారులపై తలదాచుకుంటున్న అనాథ వృద్ధులను అక్కున చేర్చుకుని ఆకలి తీర్చాలని మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు అన్నారు. ఆదివారం వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో సేద తీరుతున్న అనాథ వృద్ధులకు ఆయన దుప్పట్లు, ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.

ధ్యానంతో ఆరోగ్యం

ఖిలా వరంగల్ : ధ్యానంతోనే ఆరోగ్యకరమైన ఆనందమయ జీవితాన్ని అందుకుంటారని, శ్వాస మీద ధ్యాసే ధ్యానమని, ఆ ధ్యానంతో ఆత్మజ్ఞానం సిద్ధిస్తుందని సామాజిక వేత్త కొండ్రెడ్డి నవీన్‌రెడ్డి సూచించారు. ప్రపంచ ధ్యాన్య డే పురస్కరించుకుని ఆదివారం వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాగ్బట యోగా అండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధ్యాన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ధ్యానం విశిష్టతను తెలియజేసి ఆటువైపు మళ్లించాలన్నారు.

అలివ్ పాల్ట్రీ కన్సల్టెన్సీతో ఉపాధి పొందాలి

కాజీపేట అర్బన్ : అలివ్ పాల్ట్రీ కన్సల్టెన్సీతో ఉపాధి పొందాలని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు తెలిపారు. హనుమకొండ అదాలత్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అలివ్ పాల్ట్రీ కన్సల్టెన్సీని ఆదివారం ఆయన ప్రారంభించారు. సయ్యద్ మాసూద్, అబ్దుల్ ఖుద్దుస్, మహమ్మద్ షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల పక్కనే కోళ్ల వ్యర్థాలు

కాజీపేట : నగరంలోని 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ ప్రధాన రహదారుల పక్కన చికెన్‌షాపుల యజమానులు కోళ్ల వ్యర్థాలను పడేసి వెళ్లిపోతున్నారు. కుక్కలు వీటిని చిందరవందర చేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వాహనదారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేస్టేషన్ ఎలుగూరు, నెక్కొండ మధ్య గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై మోహినుద్దీన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎలుగూరు నెక్కొండ మధ్య రైలు నుంచి జారిపడి ఉంటాడని, తలకు బలమైన గాయాలై డౌన్ లైన్ ట్రాక్ పక్కన మోరీ నందు పడి చనిపోయాడు. మృతుడు 30 నుంచి 35 ఏళ్ల ఉంటాడని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, టీ షర్ట్ ధరించి ఉన్నాడని, మృతుడు 5'6 ఎత్తు కలిగి ఉండి శరీరం ఉబ్బిపోయి, పురుగులు పడి గుర్తు పట్టేందుకు వీలు లేని విధంగా ఉంది. ఎవరైనా గుర్తు పడితే 87126 58590, 87126 58585 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, శవాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపర్చినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు



నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీలో అధికారుల పనితీరు ఎలా ఉందో ఈ చిత్రాన్ని చూస్తే తెలుస్తుంది. 54వ డివిజన్ పోచమ్మకుంట–డబ్బాల జంక్షన్ సీసీ రోడ్డును ఇటీవల నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణానికి ముందు నుంచి కరెంట్ స్తంభాలు, ఇతర నెట్‌వర్క్‌ల స్తంభాలు రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్నా వాటిని మధ్యలో ఉంచి నిర్మాణం పూర్తి చేశారు. వాహనదారులకు ఇవి ప్రమాదకరంగా మారాయి. మురుగునీరు, వర్షపు నీరు రోడ్డు మీదకు వస్తే ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అధికారుల పనితీరుకు రోడ్డు నిదర్శనంగా ఉందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. కరెంట్ స్తంభాలు అడ్డుగా ఉన్నా రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వాహనదారులు, డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్స్

కాజీపేట రూరల్ : కాజీపేట దర్గాలో నివాసం ఉంటున్న పెన్షనర్స్ సమస్యల పరిష్కారంతో పాటు స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. దర్గా జాగీర్ ప్రాంతంలో పెన్షనర్స్ డేను పురస్కరించుకొని ఆదివారం దర్గా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డివిజన్‌లో కావల్సిన శ్మశాన వాటిక పనులు, మౌలిక వసతులు, కమ్యూనిటీ హాల్, రోడ్లు, మురికికాల్వల నిర్మాణం బడ్జెట్ లేక పెండింగ్‌లో ఉన్నాయని త్వరలో అన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ ఎమ్మెల్యేను సన్మానించారు. అలాగే 70 వసంతాలు నిండిన పెన్షనర్స్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, మోడెం సమ్మయ్య, రాందాస్, కవి శనిగరపు రాజమోహన్, గట్టయ్య, రాజారాం, కబీర్, వీరస్వామి పెన్షనర్స్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలను ఆదరించాలి

- సెయింట్ విన్సెంట్ డి పాల్ సొసైటీ ప్రెసిడెంట్ ప్రతాప్



పేదలకు అన్నదానం చేస్తున్న సొసైటీ నిర్వాహకులు

కాజీపేట రూరల్ : పేదలపై ప్రేమ, ఆదరణ కలిగి ఉండాలని సెయింట్ విన్సెంట్ డి పాల్ సొసైటీ ప్రెసిడెంట్ కమ్ముల ప్రతాప్ రత్నకుమార్ అన్నారు. కాజీపేట ఫాతిమా కేథడ్రల్ చర్చి ప్రాంగణంలో ఆదివారం సొసైటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో క్రీస్తు జయంతిని పురస్కరించుకొని పేదలకు మహాన్నదానం, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రత్నకుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అన్న మా టలు ఇతరులపై ప్రేమ, దయ, కరుణ చూపేందుకు 1997 నుంచి సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రీస్తుజయంతిని పురస్కరించుకొని ట్రిసిటీలోని పేదలకు మహాన్నదానం, దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని 27 ఏళ్ల నుంచి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చర్చి విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి మాట్లాడుతూ సెయింట్ విన్సెంట్ పాల్ సొసైటీ వారు పేదల పట్ల చూస్తున్న ప్రేమ, సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. 1500 మందికి అన్నదానం, దుస్తులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలి పారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిలుక ఆంద్రూస్, బెన్ని, ఆరోక్యస్వామి, కె.జి.మేరి, హనీ, పి.ఉషశ్రీ, పి.రీనా, సాల్మన్, సిస్టర్స్, బ్రదర్స్ పాల్గొన్నారు.

కోటలో పర్యాటకుల సందడి..



శిల్ప సంపదను తిలకిస్తున్న పర్యాటకులు

ఖిలా వరంగల్: చారిత్రక ప్రసిద్ధి చెందిన కాకతీయుల రాజధాని ఖిలావరంగల్ కోటకు ఆదివారం భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో మధ్యకోట శిల్పాల ప్రాంగణం, ఏకశిల చిల్డ్రన్ పార్క్ పర్యాటకులతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలు జిల్లాల పర్యాటకులు భారీగా తరలివచ్చి అద్భుతమైన శిల్పసౌందర్యాలను తిలకించారు.. శిల్ప సంపద, ఖుషిమహాల్, రాతి మట్టి కోట కట్టడాలు, ఏకశిలగుట్ట అందాలను తిలకించారు. గుండుచెరువుల్లో బోట్ షికారు చేశారు. అనంతరం పిల్లాపాపలతో కోటకు చేరుకున్న పర్యాటకులు ఏకశిల చిల్డ్రన్‌పార్క్‌లోని ఆహ్లాదాన్ని పంచే పచ్చని చెట్లనీడన సేదతీరారు. సాయంత్రం టీజీటీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకతీయుల చరిత్రను వివరించే సౌండ్, లైటింగ్ షోను ఆనందంగా తిలకించి వెనుదిరిగారు..

అయ్యప్ప దీక్షలతో ఆధ్యాత్మిక చింతన

కాజీపేట : అయ్యప్పస్వామి దీక్షలతో ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీహరిహరపుత్ర శ్రీ.ధర్మశాస్త్ర దేవాలయం ఆధ్వర్యంలో 30వ మండల పూజలో భాగంగా సోమిడిలో గల భక్తాంజనేయ, శ్రీరాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. 500 మంది మాలదారులకు కార్పొరేటర్ దంపతులు రవీందర్ యాదవ్, రమలు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు బుర్ర జనార్దన్ గౌడ్, బంగారు కుమారస్వామి, పాక శ్రీనివాస్, ఆరూరి సాంబయ్య, సురేష్, విజయ్ కుమార్, కోటగిరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాజీపేట : సోమిడిలో పడిపూజ చేస్తున్న కార్పొరేటర్ రవీందర్ యాదవ్‌తో భక్తులు



ఖిలావరంగల్ : సీతారామచంద్ర ఆలయంలో పూజలు చేస్తున్న మాలధారులు

శివనగర్‌లో వైభవంగా అయ్యప్ప పడి పూజ

ఖిలా వరంగల్: శివనగర్‌లోని శ్రీసీతారామ చంద్ర స్వామి కల్యాణ మండపంలో ఆదివారం మాలధారులు భారీ ఎత్తున తరలివచ్చారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షుడు గురుస్వామి బత్తిని సతీష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజను వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, గోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, డాక్టర్ రవీందర్ హాజరై అయ్యప్పస్వామిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములకు మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బత్తుల సత్యం, బత్తిని సతీష్‌గౌడ్, బైరి శ్యాం, మంచాల కృష్ణమూర్తి, రాణి, విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై రామారావు

ఖిలా వరంగల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వలమైన భవిష్యత్‌ను అందుకుంటారని, కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు అన్నారు. ఆదివారం వరంగల్ ఉర్సుగుట్ట తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో కళాశాల డైరెక్టర్స్ తాళ్ల వరుణ్, వైష్ణవి ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి సమాజానికి సేవ చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ వాహనాన్ని నడపాలని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బేతి శ్రీనివాస్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమ్యకృష్ణ, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు



కాజీపేట: చైతన్యపురి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొలువుదీరిన గోదాదేవి, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామికి ఆదివారం ధనుర్మాసోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు మంగళహారతులతో పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి రఘురామాచార్యులు ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన భక్తులు అలివేలు మంగ సమేతుడైన స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్‌కుమార్ గౌడ్, మేజర్ వడ్డెపల్లి నరేందర్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.